క్లుప్తంగా

ఉత్తమ ఉపాధ్యాయులుగా ముగ్గురు ఎంపిక

పెద్దతిప్పసముద్రం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ముగ్గురు టీచర్లు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు ఎంఈఓ నారాయణ తెలిపారు. మండలంలోని జంగంరెడ్డిగారిపల్లి, మల్లెల, బూచిపల్లి పాఠశాలల్లో పని చేసే వెంకటేశ్వర్లు, తనూజా, ఇదాయత్‌లు మంగళవారం టీచర్స్ డే సందర్భంగా రాయచోటిలో జిల్లా కలెక్టర్ నుంచి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు అందుకున్నట్లు ఎంఈఓ తెలిపారు.

ఆశా వర్కర్లపాత్ర కీలకం

కేవీపల్లె : వైద్యసేవలు అందించడంలో ఆశా వర్కర్లపాత్ర కీలకమని జిల్లా డీపీఎంఓ డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. మంగళవారం ఆశా దినోత్సవంలో భాగంగా మండలంలోని గ్యారంపల్లె పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో చేసిన పనిని బేరీజు వేసుకుని రాబోయే నెలలో ఏ కార్యక్రమంలో విధులు నిర్వహించాలి, సాధించాల్సిన లక్ష్యంపై సమీక్షించారు. ఈ నెల 9వ తేదీ నుంచి 16వ తేదీ వరకు మిషన్ ఇంద్రధనుస్సు కార్యక్రమంలో లబ్ధిదారులను గుర్తించిన వారికి టీకాలు వేయాలన్నారు.

సకాలంలో వైద్యసేవలుఅందించాలి

తంబళ్లపల్లె: ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్యసేవలు అందించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో లక్ష్మీ ఆదేశించారు. మంగళవారం ఎద్దులవారిపల్లెలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్‌ను తనిఖీ చేశారు. నిర్వహణ తీరుపై సిబ్బందిని ఆరా తీశారు. అనంతరం కోటకొండ కురవపల్లెలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని సందర్శించారు. పలువురికి వైద్య చికిత్సలు చేశారు. ఆమె వెంట మెడికల్ ఆఫీసర్ అనుపమ, డాక్టర్ మునికుమార్, వైద్య సిబ్బంది ఉన్నారు.

గర్భిణులు, చిన్నారులకు వ్యాక్సిన్

కలకడ : ప్రతి నెలా వారం రోజులు పాటు మిషన్ ఇంద్రధనుస్సు తప్పకుండ నిర్వహించి గర్భిణులు, చిన్నపిల్లలకు వ్యాక్సిన్ వేయాలని డాక్టర్ జవహర్‌బాబు సిబ్బందికి సూచించారు. మంగళవారం మండలంలోని ఎర్రకోటపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. ఆశావర్కర్లకు ఆశాయాప్‌లో నమోదు చేయవలసిన వివరాను తెలియజేశారు. ప్రతి బుధవారం, శనివారం ఐఎఫ్ఏ మాత్రలు, విటమిన్-ఏ టానిక్‌లు యాప్ అప్‌లోడ్‌చేసి అందజేయాలని ఆదేశించారు.

సామాజిక సేవాకార్యక్రమాలకు విరాళం

మదనపల్లె : సామాజిక సేవలో భాగంగా సమాజానికి సేవలందిస్తున్న ఇద్దరు వ్యక్తులకు ప్రోత్సాహకంగా రూ.20వేల విరాళం అందించినట్లు కృష్ణారెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం గురుపూజోత్సవం సందర్భంగా కళాశాలలో జరిగిన వేడుకల్లో కూరపర్తి సాయిచైతన్య ప్రవంతి ఆశ్రమ నిర్వాహకులు పద్మనాభరెడ్డికి రూ.10 వేలు అందజేశారు. అలాగే కోవిడ్ సమయంలో మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించడంతో పాటు హెల్పింగ్ మైండ్స్ పేరుతో రక్తదాన శిబిరాలు, తదితర సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న అబూబకర్‌కు మరో రూ.10 వేలు అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు.

తెగుళ్ల నివారణపై అప్రమత్తత అవసరం

కలికిరి: పంట తెగుళ్ల నివారణ పట్ల ఎప్పటికప్పుడు రైతులు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని డీఆర్‌సీ ఏడీఏ ఎంవీ శ్రీకాంత్ అన్నారు. మండలంలోని మునెళ్ళపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వరి, మిరప, వంగ పంటలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో కాండం కుళ్ళు తెగులు గుర్తించామని, నివారణకు పొలంలో నీరు తీసి హెక్సాకోనజోల్ 2మిల్లీలు లీటరు నిటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

ఎంపీ నిధులతో బోరు

పీలేరురూరల్ : రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి నిధులు రూ. 5 లక్షలతో కావలిపల్లె పంచాయతీ ఒంటిల్లు, ముల్లగూరవాండ్లపల్లెకు బోరు, మోటారు, పైపులైన్లు వేస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు లోకనాథరెడ్డి తెలిపారు. మంగళవారం బోరుకు పూజ చేసి డ్రిల్లింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పల్లెల్లో తాగునీటి సమస్య పరిష్కరించడానికి ఎంపీ తోపాటు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సహకారంతో బోరు, మోటారు, పైపులైను, ఇంటింటికి కొళాయి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఓటర్ల నమోదు, మార్పులు నిరంతర ప్రక్రియ

మదనపల్లె : ఓటరు నమోదు, మార్పులు-చేర్పులు, తొలగింపుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ఇందులో ఎలాంటి అపోహలు అవసరం లేదని ఆర్డీఓ ఎం.ఎస్.మురళి అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని తహసీల్దార్లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఓటరు నమోదు, మార్పులు-చేర్పులు అత్యంత పారదర్శకంగా జరుగుతుందని, ఏ స్థాయిలో అభ్యంతరాలున్నా తిరిగి విచారణ జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఓటర్ల నమోదుకు సంబంధించి రీ వెరిఫికేషన్ ప్రక్రియ జరుగుతోందని, వీటికి సంబంధించి ఏ స్థాయిలోనైనా అనుమానాలుంటే తెలపాలన్నారు. తహసీల్దార్‌లు మహబూబ్‌చాంద్, దైవరాజన్, జనసేన జంగాలశివరాం, ఆప్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

త్రిమూర్తుల స్వరూపమే గురువు

- ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు
- విజ్ఞానపు వెలుగులు నింపేది గురువు
- వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో విద్యలో విప్లవాత్మక సంస్కరణలు
- గురువులను సన్మానించిన ఎమ్మెల్యే నవాజ్‌బాషా



బసినికొండ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం గురుప్రసాద్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె : మనిషిలో జ్ఞానాన్ని సృష్టించే బ్రహ్మ, విజ్ఞానాన్ని వికసింపజేసే విష్ణువు, అజ్ఞానాన్ని మసిజేసే మహేశ్వరుడు.. ఈ త్రిమూర్తుల స్వరూపమే గురువు అని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ రెడ్డెమ్మ అధ్యక్షతన గురుపూజోత్సవ వేడుకలు జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ...మనిషి జీవితంలో తల్లిదండ్రులు జన్మనిస్తే.. గురువు క్రమశిక్షణతో కూడిన జ్ఞానాన్ని, విలువలను బోధించి సంఘంలో ఉత్తమపౌరుడిగా ఎదిగేందుకు తోడ్పాటునందిస్తారన్నారు. గురువు లేని జీవితం ఊహించలేనిదన్నారు. గురువుల బాధ్యతను గుర్తుచేస్తూ..వారిని స్మరించుకుంటూ, గురుపూజోత్సవం సందర్భంగా సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు, సంస్కరణలు చోటుచేసుకున్నాయన్నారు. పేదవాడికి మనం ఇవ్వగలిగే ఆస్తి చదువు ఒక్కటే అంటూ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్య కోసం రూ.12వేల కోట్లు ఖర్చుచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రైవేట్ స్కూల్స్ కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ ఫలితాలు వచ్చాయన్నారు. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేయడం, కార్పొరేట్ పాఠశాలతో సమానంగా మౌలికవసతులు కల్పించడం, అమ్మ ఒడి, విద్యాదీవెన, గోరుముద్ద, విద్యాకానుక, వసతిదీవెన తదితర అనేక సంక్షేమ పథకాలతో విద్యకు పెద్దపీట వేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రానికి మంచిచేసే వ్యక్తి, విజన్ కలిగిన నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని, ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ఎల్లోమీడియా ఏవేవో కుట్రలు చేస్తోందన్నారు. వాస్తవాలను దాచిపెట్టి ప్రభుత్వంపై బురదజల్లడమే ధ్యేయంగా పనిచేస్తున్నాయని, ఉపాధ్యాయులు వాటన్నంటినీ గమనించి, వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. అనంతరం మండలస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో వెలుగుచంద్ర, వైస్ ఎంపీపీ నందినితాజ్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, ఇస్మాయిల్, పొగాకు వీరప్రతాప్, సర్పంచ్ వెంకటరమణ, బావాజాన్, ఎంపీడీఓ భానుప్రసాద్, ఎంఈఓలు ప్రభాకరరెడ్డి, రాజగోపాల్, ఎస్టీయూ మధు, వైఎస్సార్ టీఎఫ్ మోహన్‌రెడ్డి, యూటీఎఫ్ పురంరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని శ్రీ శ్రీనివాస డిగ్రీ కళాశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కరస్పాండెంట్ ఎస్.శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
- గురువులు అందించే జ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్.ఆర్.గురుప్రసాద్ అన్నారు. జాతీయ ఉపాధ్యాయదినోత్సవం సందర్భంగా మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.
- మానవ సంబంధాల్లో గురుశిష్య సంబంధం చాలా గొప్పదని బెసంట్ థియోసఫికల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.జి.ఆనందరెడ్డి అన్నారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని మాట్లాడుతూ..గురువులు ఎలాంటి స్వార్థం లేకుండా విద్యార్థుల కోసం సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంటారని, విద్యార్థులు బాగా చదువుకుని, సమాజానికి తమవంతు సేవచేయాలన్నారు.
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ గోపతిబాలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. రిటైర్డ్ తెలుగు అధ్యాపకులు సురేంద్రరెడ్డిని ఘనంగా సన్మానించారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నిమ్మనపల్లె : మండలపరిధిలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురుపూజోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఎంఆర్‌సీ భవనంలో ఎంఈఓలు పద్మావతి, నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపీపీ జయప్రకాష్‌రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ రమణారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ శేషగిరిరావు హాజరయ్యారు. డాక్టర్.సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దివంగత మాజీ రాష్ట్రపతి డాక్టర్.సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ప్రతి మనిషి జీవితానికి గురువు ఆధారమని పేర్కొన్నారు. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయసంఘాల నాయకులు, సీఆర్పీలు, ఎంఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

నిమ్మనపల్లెలో..

నిమ్మనపల్లె : మండల పరిధిలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురుపూజోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఎంఆర్‌సీ భవనంలో ఎంఈఓలు పద్మావతి, నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపీపీ జయప్రకాష్‌రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ రమణారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ శేషగిరిరావు హాజరయ్యారు. డాక్టర్.సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రామసముద్రంలో..

రామసముద్రం : సమాజానికి మార్గదర్శకులు గురువులేనని ఎంపీడీఓ నారాయణస్వామి తెలిపారు. మంగళవారం స్థానిక బజారువీధిలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహించారు. అనంతరం వైస్‌ఎంపీపీ రమణారెడ్డి , సింగిల్‌విండో అధ్యక్షుడు కేశవరెడ్డి, మండల కన్వీనర్ భాస్కర్‌గౌడ్, ఎంఈవో హేమలత, సర్పంచ్ ఉదయశంకర్‌రెడ్డి, రాధారెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను పూలమాలలు వేసి, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, చెంబకూరు, మట్లవారిపల్లె, కెసి.పల్లె, అరికెల, ఆదర్శ పాఠశాల, కస్తూరిబాగాంధీ పాఠశాల, రామసముద్రం జెడ్పీ హైస్కూల్స్‌లో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు.

ఉపాధ్యాయుడు సమాజ నిర్దేశిక మార్గదర్శకుడు

పీలేరు : ఉపాధ్యాయుడు సమాజ నిర్దేశిక మార్గదర్శకుడని ఎంఈవోలు వై. లోకేశ్వర్‌రెడ్డి, పద్మావతి అన్నారు. మంగళవారం స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు సమాజాన్ని తీర్చిదిద్దే మార్గదర్శకుడని, విజ్ఞానానికి, జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడని పేర్కొన్నారు. అమ్మ, నాన్న ఆలన పాలన చూస్తే ఆ తరువాత జీవితాన్ని తీర్చి దిద్దేది ఉపాధ్యాయుడేనని తెలిపారు.

బి.కొత్తకోటలో..

బి.కొత్తకోట : ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. నగర పంచాయతీ పరిధిలోని బాలసానివారిపల్లె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు శ్రీనివాసులు, చెన్నకేశవులు విద్యార్థులను బిడ్డల్లా చూసుకొంటూ విద్యనందిస్తున్నారని తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు.

కలికిరిలో గురుపూజోత్సవం

కలికిరి : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో మంగళవారం గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

ప్రపంచానికే ఆదర్శం సర్వేపల్లె రాధాక్రిష్ణ

కలకడ : ప్రపంచానికే ఆదర్శం సర్వేపల్లె రాధాక్రిష్ణ అని ఆదర్శ పాఠశాల చైర్మన్ కెఎస్ మాస్తాన్, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు కొనియాడారు. మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురష్కరించుకుని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని ఉపాధ్యాయులను పూజించి, సన్మానం చేశారు. విద్యార్థులు గురువులకు పాదాభివందనం చేసి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో ఎంఈఓ మునీంద్రనాయక్, క్లష్టర్ ప్రధానోపాధ్యాయులు సరస్వతిరెడ్డి, చెంగల్‌రాయులు తదితరులు పాల్గొన్నారు.

గురువుల పాత్ర వెలకట్ట లేనిది

కురబలకోట : గురువల పాత్ర వెలకట్టలేనిదని జెడ్పీటీసీ బైసాని జ్యోతి, ఎంపీపీ బి. దస్తగిరి అన్నారు. గురుపూజోత్సవ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంఈఓలు ద్వారకనాథ్, శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును చెక్కే శిల్పులే గురువులన్నారు. విద్య ద్వారా రేపటి తరాన్ని తీర్చిదిద్దడంలో వారి పాత్ర కీలకమన్నారు. జంగావారిపల్లె అరుణమ్మ, వైస్ ఎంపీపీ ఎన్వీ రమణారెడ్డి, ఎంపీడీఓ దిలీప్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల, విశ్వం ఇంజినీరింగ్ కళాశాలల్లో కూడా ఈ వేడుకలు ఘనంగా జరిగాయి.



రామసముద్రం జెడ్పీహైస్కూల్స్‌లో..



కురబలకోటలో...

గుర్రంకొండలో..

గుర్రంకొండ : మండలకేంద్రమైన గుర్రంకొండలో ఉపాధ్యాయదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక తెలుగు జెడ్పీహైస్కూల్లో మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.బ్రహ్మకుమారీలు ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం హైస్కూల్లో ఉపాధ్యాయులకు క్రీడా పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ అహ్మద్‌బాషా, పీడీ చింతిర్ల రమేష్‌బాబు, ఉపాధ్యాయులు త్రినాథరావ్, విశ్వ, అరుణకుమారి, రెడ్డిమోహన్, మదన్ మోహన్, జావీద్, షాహీన్ పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు సర్వేపల్లె రాధాక్రిష్ణ

తంబళ్లపల్లె : మండలంలోని అన్ని పాఠశాలల్లోనూ మంగళవారం గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు విజ్ఞానాన్ని బోధించే అధ్యాపకస్థాయి నుంచి సర్వేపల్లి రాధాకృష్ణ అంచెలంచెలుగా ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతిస్థాయికి చేరి భారతరత్న పురస్కారాన్ని అందుకున్న మహోన్నత వ్యక్తి అన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులకు పాదపూజ చేసి వారి ఆశీస్సులు పొందారు.

కేవీపల్లె : మన ఎదుగుదలకు తోడ్పడే గురువుల రుణం తీర్చుకోలేనిదని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లల భవితవ్యాన్ని తీర్చదిద్దడంలో తల్లిదండ్రుల తరువాత గురువులదే ప్రధాన పాత్ర అని పేర్కొన్నారు.



నిమ్మనపల్లె : ఉపాధ్యాయుడు శ్రీనివాసులును సన్మానిస్తున్న దృశ్యం



పీలేరు : ఉపాధ్యాయ దినోత్సవంలో ఉపాధ్యాయులు



కలకడ : ఆదర్శపాఠశాలలో ఉపాధ్యాయులకు సన్మానం



గుర్రంకొండ : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న బ్రహ్మకుమారీలు

సమస్యలను వెంటనే పరిష్కరించండి

ఎమ్మెల్యే నవాజ్‌బాషా

నిమ్మనపల్లె : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. మంగళవారం స్థానిక మండలపరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ నరసింహులు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వంలో గుర్తించిన సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సచివాలయ అధికారులు తగిన చొరవచూపి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం ఒకో పంచాయతీకి రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసిందన్నారు. వీటికి అదనంగా కేంద్రప్రభుత్వం నుంచి జాతీయ ఉపాధిహామీ పథకం కింద మండలానికి రూ.60 లక్షలు మంజూరు కాగా, మరో రూ.40లక్షలు మండల గ్రాంట్ నుంచి మంజూరు చేస్తామన్నారు. మొత్తంగా ఒక్కో పంచాయతీకి రూ.30లక్షల నిధులను సమస్యల పరిష్కారానికి అందించనున్నట్లు తెలిపారు. ప్రతి పంచాయతీలోనూ రూ.20లక్షలు గడప గడపకు మన ప్రభుత్వంలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి వినియోగించాలని, మిగిలిన నిధులను ఇతర సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు వినియోగించాలన్నారు. మండలంలో 4,132 పింఛన్లు పంపిణీ చేస్తుండగా, నూతనంగా 277 పింఛన్లు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు రెడ్డిశేఖర్‌రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ జయప్రకాష్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు మహమ్మద్‌రఫీ, ఎంపీడీఓ శేషగిరిరావు, తహసీల్దార్ సీ.ఆర్.మంజుల, సీడీపీఓ సుజాత, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన

పెద్దతిప్పసముద్రం: మండలంలోని కాట్నగల్లు అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ్ మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. బి.కొత్తకోట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని సూపర్‌వైజర్ నాగరత్నమ్మ ఆధ్వర్యంలో గర్భిణులు,, బాలింతలు, చిన్నారుల తల్లులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. జెడ్పీటీసీ శివన్న కార్యక్రమానికి హాజరై ప్రభుత్వం ద్వారా అంగన్‌వాడీలకు మంజూరయ్యే వైఎస్సార్ పోషణ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

వాల్మీకిపురం: స్థానిక శ్రీ షిరిడిసాయి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్టు చైర్మెన్, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 9గంటలకు స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో తిరుపతి అరవింద్ కంటి ఆసుపత్రి సహకారంతో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

7, 8 తేదీల్లో క్రీడా పోటీలు

గుర్రంకొండ: మండల కేంద్రమైన గుర్రంకొండలో ఈనెల 7, 8 తేదీల్లో క్రీడాజట్ల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ సురేంద్రబాబు తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్థానిక తెలుగు, ఉర్దూ జెడ్పీ హైస్కూళ్లలో మండల స్థాయి క్రీడా జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తామన్నారు. ఇక్కడ ఎంపిక కాబడిన క్రీడాకారులు నియోజకవర్గ స్థాయి పోటీలకు అర్హులు అవుతారన్నారు. మండలంలోని పీడీ, పీఈటీలు తమ స్కూళ్ల పరిధిలోని క్రీడాకారులనందరిని పోటీల్లో పాల్గొనేలా చూడాలని కోరారు.

గురుభక్తిని చాటుకున్న శిష్యులు



వాల్మీకిపురం: గురువు కృపాబాయి సమాధి వద్ద ప్రార్థనలు చేస్తున్న శిష్యులు

వాల్మీకిపురం: వాల్మీకిపురం పట్టణంకు చెందిన ఉపాధ్యాయురాలు కృపాబాయి క్రిస్టోఫర్ చాలా ఏళ్ల కిత్రం చనిపోయినప్పటికీ ఆమె వద్ద చదువుకున్న శిష్యులు గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయురాలి సమాధిని శుభ్రం చేసి పూలతో అలంకరించి పూజలు చేసి గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు జీఎస్ బషీర్ అహ్మద్, మస్తాన్ సాహెబ్, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ప్రభుచరణ్, చాంద్ బాషా, మహేష్ కలిసి గురువు సమాధికి పూజలు చేసి, నివాళులర్పించి, గురు భక్తిని చాటుకున్నారు.

సంక్షేమ పాలనకే మళ్లీ పట్టం కట్టాలి

తంబళ్లపల్లె : నిరుపేదల అభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సాగిస్తున్న సంక్షేమ పాలన దృష్టిలో పెట్టుకుని ప్రజలు మళ్లీ వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని రాష్ట్రపద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ సురేంద్రనాథ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, రవిశంకర్‌రెడ్డి (చినబాబు)లు ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం కన్నెమడుగు, మర్రిమాకులపల్లె పంచాయతీలలో సర్పంచులు శ్యామలమ్మ, జ్యోతి, ఎంపీటీసీ సభ్యులు మహేష్‌ల ఆధ్వర్యంలో పల్లెబాట జరిగింది. ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరించి సమస్యలను అడిగి తెలుసుకుని కొన్ని అక్కడే పరిష్కరించారు. నూతనంగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమాలలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ సురేంద్రనాథ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు చినరెడ్డి, మల్లయ్యకొండ చైర్మన్ మల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చౌడేశ్వర్, సింగిల్‌విండో చైర్మన్ భార్గవ్‌రెడ్డి, సర్పంచులు సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, నాయకులు లక్ష్మీరెడ్డి, మల్లప్ప, రామశంకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చింతల

కేవీపల్లె : రాష్ట్రప్రభుత్వం సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కేవీపల్లె గ్రామ సచివాలయం పరిధిలోని లక్ష్మీరెడ్డిగారిపల్లె, హరిజనవాడ, లక్ష్మీరెడ్డిగారిపల్లె కాలనీ, గొంగువారిపల్లె, చెరువుకిందపల్లె, పూజారివాండ్లపల్లె తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. హరిజనవాడకు రోడ్డు సమస్య పరిష్కరించాలని, లక్ష్మీరెడ్డిగారిపల్లె కాలనీలో కాలువలు సరి చేయాలని, సీసీ రోడ్లు వేయాలని ఎమ్మెల్యేని కోరారు. విద్యుత్ సమస్యలు, భూసమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో తక్షణం పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజలను పూర్తిగా మోసం చేశారని గుర్తు చేశారు. అయితే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పలు పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగే విధంగా సరికొత్త పథకాలు తీసుకొచ్చిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. పలు గ్రామాలకు కొత్తగా తారురోడ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా అవసరమున్న గ్రామాలకు ప్రతిపాదనలు చేస్తామని చెప్పారు. గ్రామాల్లో మౌలిక వసతులకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈశ్వరమ్మ, జెడ్పీటీసీ గజ్జెల శృతి, వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి నాయకులు గజ్జెల శీన్‌రెడ్డి, సి.కె. యర్రమరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, చిన్న యర్రమరెడ్డి, మోహన్‌రెడ్డి, సైపుల్లాఖాన్, లాల్‌ఖాన్, ఫిరోజ్‌ఖాన్, రాజారెడ్డి, బసిరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, పొత్తపు సతీష్‌రెడ్డి, శ్రీనివాసులు, మల్లికార్జున, రమణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సంపూర్ణ పోషణను సద్వినియోగం చేసుకోవాలి

ఐసీడీఎస్ పీడీ ధనలక్ష్మి



చిన్నారికి పోషణ కిట్ అందజేస్తున్న ఐసీడీఎస్ పీడీ ధనలక్ష్మి

నిమ్మనపల్లె : వైఎస్సార్ సంపూర్ణ పోషణను ఆయా అంగన్‌వాడీ పరిధిలోని గర్భవతులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ధనలక్ష్మి అన్నారు. మంగళవారం సీడీపీఓ సుజాతతో కలిసి నిమ్మనపల్లెలోని రెడ్డివారిపల్లెలో అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలలో అర్హులైన లబ్ధిదారులకు వైఎస్సార్ సంపూర్ణ పోషకాహార కిట్ అందించాలన్నారు. సెప్టెంబర్ 1 నుంచి30 వరకు పోషణ మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యత, తల్లి చంటిబిడ్డలకు పాలుపట్టే విధానం, 9నెలలు నిండిన పిల్లలకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం అందించడంపై అవగాహన కల్పించారు. సంపూర్ణ పోషణ కిట్‌లను సద్వినియోగం చేసుకున్నప్పుడే చిన్న పిల్లల్లో ఆరోగ్యకరమైన ఎదుగుదల, గర్భవతుల్లో రక్తహీనత నిర్మూలన, బాలింతల్లో పాల ఉత్పత్తి సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భాను, లక్ష్మీదేవి, ఈఓపీఆర్డీ చలపతిరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు, బాలింతలు, గర్భవతులు పాల్గొన్నారు.

పేదలకు ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు వరం



పాపిరెడ్డిగారిపల్లెలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ కిషోర్‌కుమార్‌రెడ్డి

కలకడ : పేదలకు ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సేవలు వరం. గ్రామంలోని 50 సంవత్సరాల పైబడినవారికి ప్రత్యేకించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కిషోర్‌కుమార్‌రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని ఎర్రకోటపల్లె పంచాయతీ పాపిరెడ్డిగారిపల్లెలో 104 సిబ్బందితో కలిసి వైద్యసేవలను అందజేశారు. రక్తపోటు, మధుమేహం వ్యాధుల గురించి తెలియజేశారు. 50 సంవత్సరాలు పైబడిన వారికి 23 మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ చేసి చిన్నారులకు అందజేస్తున్న తిండిపదార్థలు, గుడ్లు, వంటివాటిని పరిశీలించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ జయరామయ్య, ఆరోగ్యకార్యకర్త లక్ష్మీదేవి, సిబ్బంది శివప్రసాద్, గోపిక్రిష్ణ, రోజా, రమేష్‌బాబు, పద్మావతి, శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటా వెలుగులు



ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న నాయకులు

పెద్దతిప్పసముద్రం : అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించి ప్రతి ఇంటా వెలుగులు నింపిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందని ప్రజా ప్రతినిధులు మహమూద్, సుబ్బరాం, శివన్న, డ్రిప్ రమణ అన్నారు. మంగళవారం మండలంలోని కాట్నగల్లు పంచాయతీలో మండల స్థాయి అధికారులతో కలసి ప్రజా ప్రతినిధులు పల్లెబాట కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికీ వెళ్ళి నాలుగున్నరేళ్ళ కాలంలో ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలతో పాటు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అవినీతి, అక్రమాలకు ఆస్కారం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి పథకాల సొమ్ము జమ చేస్తోందన్నారు. ఇంకా అర్హులై పథకాలు అందకుంటే తమ దృష్టికి తేవాలని ప్రజలకు సూచించారు. జగనన్న నేతృత్వంలోని సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్ళీ ఆశీర్వదించాలని కోరారు. విద్యుత్ స్థంభాలు మార్చాలని, ట్రాన్స్‌ఫార్మర్ అమర్చాలని, మురికి కాలువలు, సిమెంటు రోడ్లు వేయించాలని పలువురు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీడీఓ గిరిధర్‌రెడ్డి, తహసీల్దార్ విద్యాసాగర్, ఏఓ ప్రేమలత, నాయకులు సందీప్ రెడ్డి, కుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సత్తార్, గణపతిరెడ్డి, రియాసత్ అలీఖాన్, మురళీ, సురేంద్ర, ఉత్తన్న, పట్టెరిక శంకర్, వెంకట్‌రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.